

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

26 జూన్ 2025 పేజీలు : 08 గురువారం


కావాలంటే నన్ను కూడా

## అరెస్టు చేసుకోండి

**కార్యకర్తలను మాత్రం ఇబ్బంది పెట్టొద్దు : కాకాణి పూజిత**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

కావాలంటే తమ తండ్రిలాగా తనను కూడా అరెస్టు చేసుకోవచ్చని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. మా వెంట ఉన్న కార్యకర్తలను మాత్రం ఇబ్బంది పెట్టొద్దని కాకాణి పూజిత విజ్ఞప్తి చేశారు. గాండ్ల అమావాస్యను పురస్కరించుకుని పొదలకూరులోని శ్రీ కామాక్షితాయి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం సంగం రోడ్ సెంటర్లో ఉన్న స్వర్గీయ కాకాణి రమణారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని రాజకీయ కక్షలో భాగంగా అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి ఇరికించారన్నారు. అంతటితో ఆగకుండా ఇప్పటికే మూడు పిటి వారెంట్లు వేశారని, మరో పిటి వారెంట్ వేసేందుకు పోలీసులు సిద్ధపడుతున్నారని చెప్పారు. పిటి వారంట్లతో తన తండ్రిని ఆధారాలు లేని కేసులు వేసి మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి -మిగతా 2లో

వైసీపీ పేరు ఇక..

# రప్పా..రప్పా పార్టీ !

## ఎన్నికల గుర్తు 'గొడ్డలి'

- సైకో మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి పార్టీకి అవే కరెక్ట్
- దళిత సోదరుడు సింగయ్యది జగన్ రెడ్డి చేసిన హత్యే
- జాతీయ ఎస్సీ కమిషన్ జోక్యం చేసుకుని చర్యలు చేపట్టాలి
- దళితుల ప్రాణాలు తీయడం వైసీపీకి మొదటి నుంచి అలవాటే
- కాకులు, కోతులకు ఉండే జాలి, దయ కూడా వాళ్లకు లేకుండా పోయింది
- సెన్సేషనల్ లిక్కర్ స్కాంను డైవర్ట్ చేసేందుకే జగన్ నీచ రాజకీయాలు
- ఊళ్లోళ్ల ప్రాణాలు తీసేసే వ్యక్తికి ప్రాణ భయమనడం విడ్డూరమే
- మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వైసీపీ పేరు ఇక రప్పా.. రప్పా పార్టీ అని, ఎన్నికల గుర్తు గొడ్డలి.. అని, సైకో మనస్తత్వం కలిగిన జగన్‌రెడ్డి పార్టీకి అవే కరెక్ట్‌గా సరిపోతాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దళిత సోదరుడు సింగయ్యది జగన్ రెడ్డి చేసిన హత్యేనని, పోలీసు ఆంక్షలను ఉల్లంఘించి చేపట్టిన ర్యాలీలో సింగయ్య మెడను కారు కింద నలిపేశారని, సాటి మానవుడి ప్రాణం పోతుందనే కనికరం కూడా లేకుండా సింగయ్య శరీరాన్ని లాగి పక్కన పడేశారన్నారు. జగన్ రెడ్డి కార్యక్రమానికి పోలీసులు అనుమతి ఇచ్చింది రెంటపాళ్లలో.. అది కూడా 3 కార్లు, వంద మందికి 9 గంటల సేపు 80 కిలోమీటర్ల మేర ర్యాలీ నిర్వహించి ముగ్గురు ప్రాణాలను బలి తీసుకున్నాడన్నారు. రెంటపాళ్లకు వెళ్లింది బెట్టింగ్‌లో నిండా మునిగిపోయి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు 2024 జూన్ 9న జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే ఆయన ప్రాణాలు తీసుకున్నాడని.. వై నాట్ 175 అని జగన్ పలికిన ప్రగల్భాలను గుడ్డిగా నమ్మి బెట్టింగులు కట్టి నష్టపోయాడన్నారు. నాగమల్లేశ్వరావు ఆత్మహత్యకు కారణం కూడా జగన్ రెడ్డే అన్నారు. బెట్టింగ్‌లో నష్టపోయి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు మాజీ సీఎం వెళ్లడం కంటే దుర్మార్గం మరొకటి లేదన్నారు. గంగమ్మ జాతరలో పోతును నరికినట్టు టీడీపీ కార్యకర్తలను రప్పా రప్పా నరికేస్తామనడం తప్పుకాదని సమర్థించుకోవడం జగన్ రెడ్డి లాంటి సైకోకే చెల్లిందన్నారు. వైసీపీ పేరు మార్చి -మిగతా 2లో

## గిరిజన అభివృద్ధికి పెద్దపీట

- గిరిజనులకు 15లోగా ఆధార్, రేషన్‌కార్డులు అందిస్తాం
- ఐసీడీఎస్‌ను మరింత బలోపేతం చేస్తున్నాం
- గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**



జిల్లాలో ఆధార్, రేషన్ కార్డులు లేని గిరిజనులకు వచ్చే ఆగస్టు 15లోపు వాటిని అందిస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి సంధ్యారాణి గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించారు. ఇటీవల అమానుష దాడిలో గాయపడి కోలుకుంటున్న చిన్నారిని హాస్పిటల్లో మంత్రి పరామర్శించారు. అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు మూలాధారమని, మైదాన ప్రాంతమైన -మిగతా 2లో

అంగన్‌వాడీ భవనాలకు

## నిధులు కేటాయించండి

**గిరిజన సమస్యలపై మంత్రికి విన్నపం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**



గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణితో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భేటీ అయ్యారు. నెల్లూరు నగరం మాగుంట నివాసంలోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసానికి విచ్చేసిన మంత్రి సంధ్యారాణి అల్పాహార విందు స్వీకరించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో గిరిజనులకు, అంగన్వాడీలకు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అసంపూర్తిగా ఉన్న 23 అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ.. ఆమెకు మెమొరాండం సమర్పించారు. కోవూరు, ఇందుకూరుపేటలలో ఐసీడీఎస్ కార్యాలయాలతోపాటు మరికొన్ని అంగన్‌వాడి కేంద్రాలకు -మిగతా 2లో

## వైసీపీ పేరు ఇక 'రప్పా..రప్పా పార్టీ'

*(మొదటి పేజీ తరువాయి)*

రప్పా రప్పా పార్టీ అని పెట్టుకోవాలని.. ఎన్నికల గుర్తుగా గొడ్డలి ని మార్చుకోవాలని హితవు పలికారు. దళితుల ప్రాణాలు బలి తీసుకోవడం వైసీపీ నాయకులకు మొదటి నుంచి అలవాటే అన్నారు. గతంలో డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఉదయగిరి నారాయణ, దుగ్గిరాల కరుణాకర్.. ఇప్పుడు సింగయ్యతో పాటు మరొకరు.. ఏరోజూ ఆ దళిత కుటుంబాలను జగన్ రెడ్డి కానీ, వైసీపీ నాయకులు కానీ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. బెట్టింగులో నష్టపోయిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించే పేరుతో ర్యాలీ నిర్వహించి మూడు ప్రాణాలను బలి తీసుకున్నాడన్నారు. సింగయ్యతో పాటు మరొకరు కార్ల కింద పడి చనిపోతే.. మరొకరు అంబులెన్సులో వెళుతూ ట్రాఫిక్‌లో చిక్కుకుని సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయారన్నారు. జగన్ రెడ్డి కారులో ఆయనతో పాటు డ్రైవర్, పీఏ, సీనియర్ వైసీపీ నాయకులు కూడా ఉన్నారని, మరో వాహనంలో ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేయకుండా రోడ్డు పక్కన చెట్లలోకి లాగేయడం దుర్మార్గం అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ వెంటనే ఈ ఘటనలో జోక్యం చేసుకోవాలని, జగన్ రెడ్డి లాంటి వ్యక్తులకు దళితులు, గిరిజనుల ప్రాణాలంటే లెక్క లేకుండా పోతోందన్నారు. 80 కిలోమీటర్ల పొడవునా రోప్ పార్టీ పోలీసులను పెట్టలేదని మాట్లాడటానికి జగన్ రెడ్డికి నోరెలా వస్తుందో.. రెంటపాళ్లలో పరామర్శ పేరుతో అనుమతి తీసుకుంటే దారంతా రోప్ పార్టీ పెడతారా.. జగన్ రెడ్డి భద్రత కోసం ఆ కార్యక్రమంలో ప్రభుత్వం 679 మంది పోలీసులను నియమించిందన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి భద్రతలో ఉండే చంద్రబాబు నాయుడుపై పుంగనూరులో రాళ్లు వేయించాడని, రాళ్లు వేయడమే గాక చంద్రబాబు నాయుడుతో పాటు వందల మంది టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించాడన్నారు. ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు జైళ్లకు పోవడం, ఊళ్లు వదిలిపెట్టి పోవడం జరిగిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను అప్పట్లో నడిరోడ్డుపై కూర్చోపెట్టాడని, విశాఖలో జనసైనికులపైనా రాళ్లు వేయించాడన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్ బాబును చిత్రహింసలు పెట్టారని, సొంత పార్టీ ఎంపీలను సైతం వదిలిపెట్టకుండా కక్షసాధింపులకు పాల్పడ్డాడన్నారు. ఎంపీ రఘురామకృష్ణరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వీడియో కాల్‌లో చూసి పైశాచిక ఆనందం పొందగా, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిపై గ్రావెల్ దొంగతనం కేసు పెట్టించారన్నారు. ఇలాంటి ఎన్నో దుర్మార్గాలు చేసిన వైసీపీ పేరుతో పాటు ఎన్నికల గుర్తు కూడా మార్చేయాలన్నారు. ఒక సీఎం కుటుంబం, ఆయన సన్నిహితులు అవినీతికి పాల్పడితే ఏవిధంగా చేయొచ్చనేందుకు లిక్కర్ స్కామే నిదర్శనం అన్నారు. ఏపీ మద్యం స్కాంకు సంబంధించి అంశాలు పత్రికల్లో పుంఖానుపుంకాలుగా వస్తున్నాయని, మద్యం స్కాంలో జరిగిన అక్రమాల విలువ అధికారికంగా రూ.3200 కోట్లు అయితే.. అనధికారిక విక్రయాలతో కలిపి స్కాం విలువ రూ.10 వేల కోట్లపైనే అన్నారు. తండ్రి సీఎంగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.43 వేల కోట్లు దోపిడీ చేసి 13 సీబీఐ కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని, ఢిల్లీలో రూ.150 కోట్లలోపు మద్యం



స్కాంకే సీఎం, డిప్యూటీ సీఎం, పలువురు ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కీలక నేతలు నెలల తరబడి జైళ్లకు వెళ్లారన్నారు. లిక్కర్ స్కాంలో వెలుగు చూస్తున్న నిజాలు చూస్తే సిట్ అధికారులకే మైండ్ బ్లాక్ అవుతోందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూటింగ్, డిస్టలరీల స్వాధీనం, విదేశీ అకౌంట్లు, బంగారు నగలు, వజ్రాల లావాదేవీలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. సెన్సేషనల్ కరప్షన్ కేసు అయిన లిక్కర్ స్కాం డైవర్షన్ కోసమే రోజూ ప్రెస్‌మీట్లు పెట్టి జగన్ రెడ్డి హడావుడి చేస్తున్నాడన్నారు. రాష్ట్రం సజావుగా నడవడం, అభివృద్ధి చెందడం జగన్ రెడ్డికి, సాక్షికి ఇష్టం లేదని, ప్రాణాలకు రక్షణ లేదని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ఊళ్లోళ్ల ప్రాణాలు తీసే జగన్ రెడ్డికి ప్రాణభయం అనడం విచిత్రమని, 679 మంది పోలీసులు భద్రతగా ఉంటే ప్రాణభయమెందుకో అన్నారు. కాకులు, కోతులు చనిపోయినప్పుడు వందల కొద్ది కాకులు, గుంపులుగా కోతులు అక్కడకు చేరుకుని మూగవేదన అనుభవిస్తాయని, కనీసం పక్షులు, జంతువులకు ఉన్నంత జాలి, దయ కూడా జగన్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులకు లేకుండా పోయాయన్నారు. ఇలా క్రూరంగా ప్రవర్తించే వారి గురించి ఎక్కడో పత్రికల్లో వార్తలు చదువుతుంటాం.. వైసీపీ నాయకుల ముందు వారికి డిపాజిట్లు కూడా దక్కేలా లేవని, ముగ్గురు ప్రాణాలు పోతే ప్రెస్‌మీట్లు పెట్టి జోకులేస్తున్నాడని, సైకో మనస్తత్వం కలిగిన వారికే ఇలాంటివి సాధ్యమవుతాయని సోమిరెడ్డి పేర్కొన్నారు.

### అంగన్‌వాడీ భవనాలకు నిధులు కేటాయించండి

*(మొదటి పేజీ తరువాయి)*

మరమ్మతులు చేయించాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని 13 అంగన్‌వాడి కేంద్రాలలో టాయిలెట్స్, మరో 12 అంగన్‌వాడి కేంద్రాలలో తాగునీటి సౌకర్యం కోసం అవసరమైన 6 లక్షల 72 వేల రూపాయల నిధులు త్వరగా మంజూరు చేయాలని కోరారు. చంద్రశేఖరపురంలోని ఏకలవ్య పాఠశాల అభివృద్ధికి 3 కోట్ల 63 లక్షలు, అసంపూర్తిగా ఉన్న ఇందుకూరుపేట ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు 34 లక్షల 80 వేలు నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్‌రెడ్డి, శ్యామ్‌రెడ్డి పాల్గొన్నారు.

## వడ్డిపాలెంలో మురుగు సమస్యకు పరిష్కారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం పాత వంగల్లు పంచాయతీ వడ్డిపాలెం గ్రామంలో ఎన్నో ఏళ్ల మురుగు సమస్యకు పరిష్కారం దొరికింది. అనేక సంవత్సరాల నుండి కాలువ పనులు చేపట్టకపోవడంతో గ్రామంలో నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్, వర్షపు నీరు, పొలాల నుంచి వచ్చేటువంటి పులక నీరన్నీ కూడా ఈ కాలవగుండానే ప్రవహించే పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యను గ్రామస్తులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఆమె.. తక్షణం మురుగు పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే అధికారులు బుధవారం గ్రామంలో కాలువ పనులు చేపట్టారు. ఏళ్ల సమస్యను పరిష్కరించడంపై వడ్డిపాలెం గ్రామస్తులు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమకు అపరిశుభ్రత, రోగాలబారిన పడకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు.

## దివ్యాంగుల పాలిట వరం జీవో నెం.4

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో తీసుకున్న నిర్ణయం దివ్యాంగుల పట్ల వరమైందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని ఆమె నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దివ్యాంగులకు సంబంధించిన పారా స్పోర్ట్ చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్హతలను బట్టి ఎలాంటి పోటీ పరీక్షలు లేకుండా దివ్యాంగులకు ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు కల్పిస్తూ.. జీవో నెంబర్ 4 విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పారా స్పోర్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మాల్యాద్రి నాయుడు, గుంటూరు జిల్లా సెక్రటరీ డాక్టర్ వై శ్రీనివాస్ గౌడ్, నెల్లూరు జిల్లా సెక్రటరీ కటారి యాదగిరి, ట్రైన్ ఇంచార్జ్ సురేష్, ఇంటర్నేషనల్ పారా క్రీడాకారిణి భవానీ, ఇంటర్నేషనల్ పారా స్విమ్మింగ్ క్రీడాకారుడు పోరెడ్డి చరిత్, వీల్‌చైర్ నేషనల్ క్రికెటర్ పెంచలయ్య, క్రీడాకారులు దివ్యాంగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కావాలంటే నన్ను కూడా అరెస్టు చేసుకోండి

*(మొదటి పేజీ తరువాయి)*



చేయడని, తనతో ఉన్న వారిని కూడా ఎలాంటి తప్పు చేయ నివ్వరని, అలాంటి వ్యక్తిని అక్రమ కేసులతో వేధించడం సమంజసమేనా.. అని ప్రశ్నించారు. తన తండ్రి ఎప్పుడు రాజకీయ కక్షలకు పాల్పడలేదన్నారు. అధికారం ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, రేపు అధికారం మారిన తర్వాత ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సమావేశంలో జడ్పీటీసీ తెనాలి నిర్మల, వైస్ ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కోనం బ్రహ్మయ్య, గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, షేక్ అంజాద్, రావుల ఇంద్రసేన్ గౌడ్, డాక్టర్ నీలి పెంచలయ్య, దాదిబత్తిన విజయభాస్కర్ రెడ్డి, షేక్ గౌస్ బాషా, కేతు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన అభివృద్ధికి పెద్దపీట

*(మొదటి పేజీ తరువాయి)*

జిల్లాలో ఇప్పటికీ అమాయక గిరిజనులకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఆధార్, రేషన్ కార్డులను వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించామన్నారు. అదేవిధంగా మారుమూల పల్లెల్లో తాగునీరు, సాగునీరు మౌలిక వసతుల కల్పనయే ఐటీడీఏల ప్రథమ కర్తవ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో గిరిజన అభివృద్ధికి గత సంవత్సరం 1300 కోట్ల నిధులు వ్యయం చేశామన్నారు. అలాగే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా 206 రోడ్లకు 550 కోట్ల నిధులు వ్యయం చేశామన్నారు. నెల్లూరు ఐటీడీఏ పరిధిలోని కావలి, తిరుపతి, కె.వి.పల్లి తదితర ప్రాంతాల్లోని గురుకుల పాఠశాలల అభివృద్ధికి దాదాపు 18 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. గురుకుల పాఠశాలల్లోని 12 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు, ఏడుగురు ఐఐటీలలో సీట్లు సంపాదించడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో త్రాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. పేద గిరిజనులు వెనుకబడిన తెగలుగా మిగిలిపోకుండా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించి పైకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఆపేసిన 16 గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరించామన్నారు. త్వరలోనే సీఎం స్థాయిలో నిర్ణయం తీసుకొని యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**అంగన్వాడీలలో మెలైన పౌష్టికాహారం..**

జిల్లాలోని ఐసీడీఎస్ ద్వారా 12 ప్రాజెక్టులు అమలవుతున్నాయని, 3 వేల అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర పథకాలను సమీక్షించామన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పౌష్టికాహార లోపం ఉన్న వారిని గుర్తించి వారికి సరైన పోషకాహారం అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి అంగన్వాడిలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్ష రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్న అంగన్వాడీలకు ప్రథమ ప్రాధాన్యమిచ్చి మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలోని 6800 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడంతో ప్రత్యేక టీచర్, ఆయాలను నియమిస్తున్నామన్నారు.

**మానవతా విలువలు మంటగలుస్తున్నాయి..**

ఇటీవల జిల్లాలోని ఇందుకూరుపేట మండలంలోని ఓ గ్రామంలో అమానుష దాడికి గురై చికిత్స పొందుతున్న బాలికను మంత్రి పరామర్శించారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. చిన్నారి చదువుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. సమావేశంలో ఐసీడీ ఎస్ పీడీ హేనా సుజన్, ఐటీడీఏ పీఓ మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకొని..

# దానికి అనుగుణంగా ఎరువులు వాడాలి

### ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** జీవన ఎరువులు పొలాలకు వాడడం వల్ల రసాయని ఎరువులకు పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ తెలిపారు. తోటపల్లి గూడూరు మండలం మాచర్ల వారి పాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ కెవికె శాస్త్రవేత్తలు శివజ్యోతి ఇఫ్కో మేనేజర్ లక్ష్మీ నారాయణ విచ్చేశారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ మాట్లాడుతూ.. ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడుకోవాలని తెలిపారు. భూసార పరీక్ష చేయించుకోవడం వల్ల భూమిలో ఉన్న నత్రజని భాస్వరం పొటాషియం శాతం సేంద్రీయ కర్బనం జింకు లోపం గంధకం ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. కొన్ని ప్రాంతాల్లోని పొలాల్లో గంధకం ఎక్కువగా ఉండటం వల్ల నాటిన వరి చనిపోతుందని అందువల్ల గంధకం లేని రసాయనాన్ని వాడాలని రైతులకు సూచించారు. పంట వేసే ముందు దమ్ము చేసుకుని వరి నాటినట్లయితే భూసారం పెరిగి రసాయనకి ఎరువుల వాడకం తగ్గుతుందని ఎరువులపై పెట్టే ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. శాస్త్రవేత్త శివ జ్యోతి మాట్లాడుతూ.. జీవన ఎరువులైన అజోస్పైరిల్లం, పాస్ఫోసాల్వింగ్ బ్యాక్టీరియా పొటాస్ రిలీజింగ్ బ్యాక్టీరియా 500ఎంఎల్ పరిమాణంలో పంటలలో వాడినట్లయితే రసాయనిక ఎరువులపై పెట్టే ఖర్చు తగ్గించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఏడిఏ రాజ్ కుమార్ తోటపల్లి గూడూరు ఎంఏఓ శిరీష రాణి గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణరాష్ట్ర విద్యుత్‌శాఖ డైరెక్టర్‌గా..

# నెల్లూరు జిల్లా వాసి నరసింహులు



### పలువురు ఇంజనీరు కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు హర్షం

**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయి మండలానికి చెందిన నరసింహులు తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ విభాగం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం ఆయన అధికారికంగా భాధ్యతలు స్వీకరించారు. కలువాయి మండలంలో జన్మించిన నరసింహులు కుల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యను, నెల్లూరు కేఏసీ కళాశాలలో ఇంటర్మీడియట్, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీలో ఇంజనీరింగ్ కోర్సును పూర్తి చేశారు. 1992లో ఎలక్ట్రిసిటీ బోర్డ్ నందు అసిస్టెంట్ -ఇంజనీరుగా ఉద్యోగ ప్రవేశం చేసిన నరసింహులు అంకితభావ విధులతో శాఖాపరమైన ప్రగతి బాటలో ముందుకు తీసుకెళుతూ అసి స్టెంట్ డివి జనల్ ఇంజనీరుగానూ, డివిజనల్ ఇంజనీరు, సూపరిండెంటింగ్ ఇంజనీరుగానూ, చీఫ్ ఇంజనీరుగానూ అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ, నీతి నిజాయితీలకు మారుపేరుగా నిలిచిన నరసింహులు బుధవారం తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ విభాగం డైరెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన నెల్లూరు జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీరు విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మన్నేపల్లి శ్రీధర్, ఆదేపూడి సోమశేఖర్రెడ్డి, రమేష్ చౌదరి, బెనర్జీ, ఎం.భానునాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ల తోపాటు కార్మిక సంఘాలు, అసోసియేషన్ల నాయకులు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు.

# 19వ డివిజన్ ప్రజల రుణం తీర్చుకోలేనిది..

### జీవితాంతం మీ సేవకుడుగానే ఉంటా
### టీడీపీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు తనకు జన్మనిస్తే 19వ డివిజన్ ప్రజలు తనకు రాజకీయ జన్మనిచ్చారని, అటువంటి ప్రజలకు జీవితాంతం సేవకుడిగా తాను ఉంటానని తెలుగుదేశం పార్టీ నాయకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం డివిజన్ రామలింగాపురం అండర్ బ్రిడ్జి దగ్గర నుంచి సమస్య మీది - పరిష్కరించే బాధ్యత నాది కార్యక్రమానికి బుధవారం సాయంత్రం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేస్తూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత కార్పొరేషన్ ఎన్నికల్లో తనపై నమ్మకం ఉంచి తన సతీమణిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో 19వ డివిజన్లో సుమారు 6 కోట్ల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. స్థానిక ప్రజలు నుంచి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని వివిధ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధితో పాటు వివిధ కార్యక్రమాలకు ఈ నిధులు ఖర్చు చేశామన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి నాయకత్వంలో 19 డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. స్థానికంగా ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, డిష్ రమేష్, జాన శివయ్య గౌడ్, కోరేం వెంకటేశ్వర్లు, రమేష్, గురుస్వామి, గోపాలయ్య, వేలూరు శ్రీధర్ రెడ్డి, రఘు రామి రెడ్డి, కోరేం ప్రవీణ్, కాయల మధు, మల్లి, సుధీర్ సునీల్, పెంచలయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ ఖాదర్ బాషాతోపాటు పలువురు పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌లో.. మాజీ మంత్రి కాకాణిని

## 30 ప్రశ్నలతో విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** అక్రమంగా సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి మట్టిని తరలించారనే ఆరోపణలపై నమోదైన కేసులో రెండో నిందితుడైన కాకాని గోవర్ధన్ రెడ్డి పై పోలీస్ కస్టడీలో విచారణ చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం మాజీ మంత్రి వైసిపి నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డిని జిల్లా జైలు నుంచి బుధవారం కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్ తరలించి ఆయనను 30 ప్రశ్నలతో పోలీసులు విచారించారు. బాపట్ల డిఎస్పి, సిట్ అధికారి రామాంజనేయులు ఆధ్వర్యంలో కాకాని గోవర్ధన్ రెడ్డిపై ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టడానికి పోలీసులు ప్రయత్నించారు. విచారణ సమయంలో మధ్యవర్తులు వెంకటాచల మండలం ఇడిమేపల్లి గ్రామానికి చెందిన దేవరపాటి నాగేంద్రబాబు, వెంకటాచలం మండలం, కురి చెర్లపాడుకు చెందిన కవర గిరి వినయ్, కాకాని గోవర్ధన్‌రెడ్డి తరపున ఆయన న్యాయవాది సిద్దన సుబ్బారెడ్డి సమక్షంలో కాకాని గోవర్ధన్ రెడ్డిని పోలీసులు విచారించారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం గురువారం కూడా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు కూడా విచారణ కొనసాగుతుంది. కాకాని గోవర్ధన్‌రెడ్డిని పోలీస్ కస్టడీ విచారణకు తరలించాలని మంగళవారం కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం కాకాని గోవర్ధన్ రెడ్డిని సిట్ అధికారి బాపట్ల డీఎస్పీ విచారణ చేస్తున్నారు.

## ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో క్షేత్ర సహాయకులు, మేట్‌లు కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. ఆయన బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలన్నారు. ఉద్యాన పంటలకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. పనుల వద్ద కూలీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. హాజరైన కూలీలకు కొలతలు కేటాయించి పనులు చేయించాలన్నారు. పనులకు హాజరైన వారికి మాత్రమే మస్టర్లలో హాజరు నమోదు చేయాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో ఈసీ తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పీఈటీ ఉస్మాన్ అలీ మృతి..

▸ పలువురు సంతాపం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా సుదీర్ఘకాలం పనిచేసి వేలాది మంది విద్యార్థుల మన్ననలు పొంది, ఎంతో మంది జిల్లా రాష్ట్ర స్థాయి క్రీడాకారులను అందించిన ఎండి ఉస్మాన్ అలీ (84) బుధవారం ఉదయగిరిలోని తన స్వగృహంలో స్వర్గస్తులవడం పట్ల పలువురు సంతాపం ప్రకటించారు. రిటైర్డు ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంఘం ఉదయగిరి తాలుకా అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ బాషా, అబ్దుల్ రషీద్, ఏపీ ఉపాధ్యాయ సమాఖ్య జిల్లా మండల నాయకులు ఎండి ఖాజ, షబ్బీర్, ఉదయగిరి ఖాదరీయ ఆస్తానా అధ్యక్షుడు అహమద్ బాషా ఖాలిది, ఉదయగిరి అభివృద్ధి ఫోరం అధ్యక్షుడు వి. రామచంద్రమూర్తి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రాధాకృష్ణ రెడ్డి నియామకంపై నాగరాజు హర్షం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండల టీడీపీ అధ్యక్షుడిగా కట్టంరెడ్డి రాధాకృష్ణ రెడ్డిని నియమించడంపై తిరుపతి పార్లమెంట్ తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆస్తోటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ రెడ్డి సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలందించారని, ఆయన నేతృత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. సోమిరెడ్డి అడుగుజాడలో నడుచుకుంటూ ప్రజలకు సేవ చేయడానికి తాము సన్నద్ధమని అన్నారు.

# రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణను పటిష్టంగా చేపట్టండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు బారా షాహీద్ దర్గా రొట్టెల పండుగలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత కల్పించి, ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని వివిధ విభాగాల అధికారులకు కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. రొట్టెల పండుగ నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రొట్టెల పండుగ పటిష్ట నిర్వహణకు వివిధ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శుల గత అనుభవాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. జులై నెల 6వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న పండుగలో విధులను నిర్వహించాల్సిన సిబ్బంది జాబితాను సంసిద్ధం చేయాలని ఆదేశించారు. పండుగ ప్రారంభం నాటికి దర్గా ప్రాంగణంలో జోన్ల వారీగా విభాగాల ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, మున్సిపల్ సిబ్బందికి భోజన వసతి, హై మాక్స్ విద్యుత్ లైట్లు, తాత్కాలిక అంతర్గత దారుల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, బ్లీచింగ్, సున్నం, మొబైల్ టాయిలెట్లు, బయో టాయిలెట్లు, రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు, సి.సి కెమెరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, మైక్ అనౌన్స్మెంట్, ఘాట్ ప్రాంతంలో షవర్ల ఏర్పాటు, రూట్ మ్యాప్‌ల ప్రదర్శన, బారికేడ్ల నిర్మాణం తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. బారాషాహీద్ దర్గా సమీపంలోని హొటల్లు, కళ్యాణ మండపాల నిర్వాహకులతో మాట్లాడి వర్షం ప్రభావంతో అత్యవసరమైన సందర్భాల్లో భక్తులకు ఆశ్రయం కల్పించేందుకు సంసిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రొట్టెల పండుగ నిర్వహణలో గత ఏడాది జరిగిన లోపాలను గుర్తించి పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, రొట్టెల పండుగ విశిష్టతను పెంచే విధంగా అన్ని సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ శేష గిరిరావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, హార్టికల్చర్ ఏడి నరసింహారావు, అన్ని విభాగాల అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలన

## ● కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో ఈనెల 27వ తేదీ ఉదయం 10గంటలకు కొమ్మరపూడి గ్రామ ప్రధాన రహదారి శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అదేవిధంగా ఈనెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. అలాగే గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంలో, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, కొమ్మరపూడి గ్రామ ప్రజలు రోడ్డు సమస్యను తెలియజేయగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహకారంతో 80లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు పనులకు 27వ తేదీన శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ మండల ఎమ్మెల్యే కార్యాలయం వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టిడిపి నాయకులు నెట్టెం సురేష్ నాయుడు, రామారావు, పచ్చిపాల వేణు, అంబటి మురళి, మహేష్, పి.అనిల్, నరసయ్య, మల్లి, జనార్ధన్, గురజాల వెంకటేశ్వర్లు, కిరణ్, కె.రఫీ, ఖాజమస్థాన్, పలువురు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్లను రెవిన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు హేతుబద్ధీకరణ చేయాలి

## గ్రామ సర్వేయర్ల సంఘం నాయకులు గోపాలకృష్ణ, లక్ష్మానంద డిమాండ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ సర్వేయర్లను జనాభా ప్రాతిపదికన కాకుండా రెవిన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు హేతుబద్ధీకరణ చేయాలని రాష్ట్ర గ్రామ సర్వేయర్ల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మానంద డిమాండ్ చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కౌన్సిలింగ్ ద్వారా ప్రక్రియ చేసే మహిళా ఉద్యోగులను ఇతర శాఖలకు బదిలీ చేసే ముందు ఉద్యోగుల సమ్మతి మేరకు జరగాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేయాలని సూచించారు. ఉద్యోగులను ముందుగా రేష్మరైజేషన్ పూర్తి చేసి చేయాలని తెలిపారు. అదేవిధంగా రేష్న రైజేషన్ ప్రక్రియను సీనియార్టీ ప్రాతిపదికన చేయాలని కోరారు. సర్వే డిపార్ట్మెంట్లో ఉన్నటువంటి ఉద్యోగులందరినీ టెక్నికల్ డిపార్ట్మెంట్ చేస్తూ టెక్నికల్ ఇస్తుందో దాని ప్రకారం సర్వేర్లకు జీతం ఇవ్వాలని కోరారు. సర్వేయర్ల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం స్పందించి వాటిని త్వరగా పరిష్కారం చేయాలని కోరారు. తాము గ్రామస్థాయి ఉద్యోగులమని తమకు సొంత మండలాల్లో పోస్టింగ్ ఇచ్చేటట్లు అవకాశం ఇవ్వాలని చెప్పారు. సర్వేయర్లకు అంతర్ జిల్లా బదిలీల్లో మ్యూచువల్, మెడికల్ స్పోస్, వికలాంగులు, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకొని బదిలీలు చేయవలెను కోరారు. తమకు రావలసిన టిఏ, డీఏ బకాయిలు చెల్లించాలని చెల్లించాలని కోరారు. సమావేశంలో సిహెచ్ అంకయ్య, ఎన్ ఫణి చైతన్య, రేష్మ, ఎస్‌కె అస్మతుల్లా, ఎస్‌కె నయాజ్, బి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రఫీ అకాల మరణం బాధాకరం : మలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం తెలుగు దేశం పార్టీ ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మహమ్మద్ రఫీ అకాల మరణం చాలా బాధాకరమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో ప్రైవేట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పార్టీ సుబ్బానాయుడు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలను ఎంతో ఉత్సాహపరిచి అందరికీ తోడు ఉండి పార్టీకి తను చేసిన సేవలను కొనియాడారు. రఫీ చనిపోవడం పార్టీకి తీరనిలోటని అలాగే చాలా బాధాకరమని తెలిపారు. అంతేకాకుండా ఎల్లప్పుడూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వ్యక్తి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# నీటి వాడకంలో పొదుపు చర్యలు పాటించాలి..

▸ ఐఏబి తీర్మానం ప్రకారం 7,420 ఎకరాలకు సాగునీరు ▸ చెన్నైకి దినసరి కోటా కింద 2332 క్యూసెక్కుల త్రాగనీరు ▸ పునరావాసాల్లో మైనర్ క్లర్క్‌కు ప్రతిపాదనలు ▸ ఎస్ఎస్ఎల్సీ, ఎస్బీ సబ్డివిజన్-3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.ప్రసున్న



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** సాగు, త్రాగు అవసరాల నిమిత్తం ఉన్నతాధికారుల ఆదేశానుసారం కండలేరు జలాశయం నుంచి విడుదల చేస్తున్న నీటి వాడకంలో పొదుపు చర్యలు పాటిస్తూ, ప్రతి నీటిబొట్టునూ వృధాకాకుండా ఒడిసిపట్టి సద్వినియోగపరచు కోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎస్ఎస్ఎల్సీ ఎస్బీ సవిజన్-3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.ప్రసున్న సూచించారు. బుధవారం స్థానిక కొత్తూరు. తెలుగుగంగ క్యాంప్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఎస్ఎస్ఎల్సీ, ఎస్బీ సబ్డివిజన్-3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చాంబర్లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మొదటి బ్రాంచెకెనాల్ 1వ కిలో మీటరు నుంచి 11.213వ కిలోమీటరు వరకు, అలాగే సత్యసాయిగంగ కెనాల్‌కు సంబందించి 29 నుంచి 39వ కిలోమీటరు వరకు ఎస్ఎస్ఎల్సే. ఎస్బీ సబ్డివిజన్-3 పరిధిలోకి వస్తుందన్నారు. ఐఏబీ తీర్మానం ప్రకారం ఎస్ఎ స్ఎల్సీ, ఎస్బీ సబ్డివిజన్-3 పరిధిలోని మొదటి బ్రాంచెకెనాల్ ద్వారా 7,420 ఎకరాల ఆయకట్టు పంటలకు దినసరి కోటా కింద 85 క్యూసెక్కుల చొప్పున సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందన్నారు. ఇదే క్రమంలో చెన్నై ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు రోజువారి కోటా కింద 2332 2332 క్యూసెక్కుల త్రాగనీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎస్ఎస్ఎల్సీ, ఎస్బీ సబ్డివిజన్-3 ఆధీనంలో ఉన్న దాచూరు, కమ్మపల్లి రామకూరు, వెలుగోను, తూమాయి, గిలకపాడు తదితర 6 పునరావాస కేంద్రాల్లో ఆలయాల నిర్మాణాలు, ఇతర మైనర్ వర్క్స్ నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కెనాల్స్ ప్రవాహాలు, జలాశయాలు, చెరువుల్లో ఈత సరదా వల్ల ఎదురయ్యే అనర్థాలతోపాటు వాటి పర్యావసానాలను ప్రజల ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈత నేర్చుకోవాలన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ అందుకు అనువైన వసతులు, సౌకర్యాలు ఉన్న ప్రదేశాలను ఎంచుకోవాలన్నారు. కండలేరు రిజర్వాయర్ తోపాటు పరిసర ప్రాంతాల్లోని కాలువల వద్ద స్పెషల్ మానిటరింగ్తో పటిష్ట పర్యవేక్షణ చర్యల నిమిత్తం అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, సహోద్యోగుల సహకారం, రైతులు, ప్రజల భాగస్వామ్యాలతో నిర్దేశిత ఎస్ఎస్ఎల్సీ, ఎస్బీ సబ్డివిజన్-3 లక్ష్యాలను నూరుశాతం పురోగభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపుగా సిఐకి ప్రశంసా పత్రం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉదయగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావుకు బుధవారం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ప్రశంసా పత్రం అందించారు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో జిల్లాస్థాయిలో ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ వెంకట్రావుకు ఎస్సీ కృష్ణకాంత్ ఇటీవల అప్పగించిన స్పెషల్ టాస్క్‌లను నిబద్దతలో విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభను చాటారు. దీంతో ఎస్పీ ఆయనకు ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఉదయగిరి సర్కిల్ పరిధిలోని పలువురు ఎస్సైలు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# సౌత్ మోపూర్‌లో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల

- 30వ తేదీ వరకు ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స శిబిరం
- కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, శోభారెడ్డి (యూఎస్‌ఏ)వారి సౌజన్యంతో



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సౌత్ మోపూర్‌లో శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, చెన్నై, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, శోభారెడ్డి (యూఎస్‌ఏ) సౌజన్యంతో ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స శిబిరాన్ని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సౌత్ మోపూర్ గ్రామం నందు ఏడు రోజులపాటు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స అందిస్తున్న శంకర నేత్రాలయ చెన్నై యాజమాన్యానికి, వైద్యులకు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, కాటంరెడ్డి శోభా రెడ్డి(యూఎస్‌ఏ)కు నెల్లూరు రూరల్ ప్రజలు పక్షాన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరికి కూడా మెరుగైన వైద్యం అందించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే అనేక ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలందరూ సౌత్ మోపూర్ గ్రామంలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించే ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్స శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకొని ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, నెల్లూరు రూరల్ మండలం ఎమ్మెల్యే కార్యాలయం ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, కనుపూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తుళ్లూరు రామయ్య మరియు సౌత్ మోపూర్ టిడిపి గ్రామ అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్, మండల కో ఆప్షన్ నెంబర్ మీరా మొహిద్దిన్, టిడిపి నాయకులు రాపూరు శేఖర్, చెన్నారెడ్డి సురేందర్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మనవరపు భాస్కర్, ఆరెద్దల మణి, టి.కామాక్షయ్య, సాదేపల్లి విజయభారత్, బి.గోపాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న పల్లెలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగుర వేద్దాం

**మంద వెంకటేశ్వరరావు మాదిగ**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేతమంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలంలోని, మాదవ నగర్ గ్రామంలో నేడు, ఎంఎస్పీ మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, కో ఇన్చార్జ్ మొలబంటి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ మంద వెంకటేశ్వరరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. జూలై 7 నాటికి 30 సంవత్సరాలు పూర్తి చేసుకొని 31 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గ్రామ గ్రామాన ఎగుర వేయాలని మాదిగల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగుర వేయ్యాలని చదువుకున్న యువకులు ఎమ్మార్పీఎస్ కమిటీలో మాదిగ పెద్దలు ఎంఎస్పీ కమిటీలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరతో పాటు సమాజంలో అన్ని వర్గాల కోసం పాటుపడిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉధ్యమనేత మందకృష్ణ మాదిగకు ఉందని మాదిగలకే కాకుండా వికలాంగులు వృధ్ధుల వితంతువుల, పెన్షన్ పెంపులో కీలక భూమిక ఎమ్మార్పీఎస్ ఉధ్యామానిదని అదేవిధంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి మాదిగ పల్లెలో జెండా దిమ్మెలు నిర్మాణం చేపట్టి జూలై 7 వ తేదీన ఒక పండుగ వాతావరణంలా ప్రతీ మాదిగ పల్లెల్లో జెండా ఆవిష్కరణలు జరగాలని సూచించారు. అనంతరం వెంకనపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాటి రవీందర్ మాదిగ, ఉపాధ్యక్షులు మొలబంటి రఘు మాదిగ, ప్రధాన కార్యదర్శి మొలబంటి జీవా మాదిగ, ఎంఎస్పి గ్రామ కమిటీ అధ్యక్షులు మొలబంటి మాల్యాద్రి మాదిగ, ఉపాధ్యక్షులు మొలబంటి శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిమొలబంటి వెంకటేశ్వర్లు మాదిగ కోశాధికారి మొలబంటి నాగయ్య మాదిగలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు గంగపట్ల నాగరాజు మాదిగ, గంగపట్ల వెంగళరావు మాదిగ, దండు మస్తాన్ మాదిగ, మంగళ కిశోర్ మాదిగ గ్రామంలో పెద్దలు యువకులు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మలేరియా వ్యాధిని అరికట్టెందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లూరు జిల్లా మలేరియా అధికారిణి ఇ.హుసేనమ్మ తెలిపారు. బుధవారం నెల్లూరు నగరంలోని శిఖరం వారి వీధి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కాపు స్ట్రీట్ సచివాలయంలోని మంగలి వీధిలోని మలేరియా కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే, పీడీపీ వర్క్, ఫీవర్ సర్వే, ఇండోర్ రెసుడ్యూయల్ స్ప్రేకాంటాక్ట్ రక్తపూతల సేకరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలో దోమ లార్వాను సేకరించి లార్వా పెరుగుదలను ప్రదర్శన ద్వారా చూపించారు. సీజన్ మారుతున్న దృష్ట్యా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఫ్రైడే డ్రై డే విధిగా పాటించాలని తద్వారా కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని, నిదురించునప్పుడు దోమతెరలు వాడాలని ప్రజలకు తెలియజేశారు. ఈ జూన్ నెలలో జరుగుతున్న మలేరియా మాసోత్సవాల సందర్భంగా ఈ ప్రాంతంలో మలేరియా వ్యాధి గురించి నివారణ చర్యల గురించి ఆరోగ్య సిబ్బంది తీసుకొనవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు, ఎస్‌యుఓలు సాంసన్ బాబు, రామారావు ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్‌ఎం సచివాలయ శానిటరీ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## 3 నెలలలో టీబీ ప్రోగ్రామ్‌ను పూర్తి చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అన్ని శాఖల సహకారంతో మూడు నెలల్లో టీబి ప్రోగ్రామ్‌ను 100శాతం పూర్తి చేయాలని నెల్లూరు జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబి ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె ఖాదర్ వలీ ఏసీఎస్‌ఆర్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్యలక్ష్మి, పలమనాలజీ హెచ్‌ఓడి డాక్టర్ అరుణ తెలిపారు. బుధవారం ఏసీఎస్‌ఆర్ మెడికల్ కాలేజీలో కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏసీస్సార్ కాలేజీ ప్రెజెంటివ్ ఎగ్జామినేషన్స్ టీబీ నోటిఫికేషన్‌ని, ఏసీస్సార్ కాలేజీలో ఎన్‌టివిపి ప్రోగ్రాం గురించి వివిధ రకాల అంశాల గురించి చర్చించారు. ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం గురించి క్షేత్రస్థాయిలో టిబి రోగులకు అందుతున్న సేవలు గురించికూడా క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్‌ఓడి, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థుల ఎంపిక



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం నుండి నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు, కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాల చెందిన ఒక విద్యార్థి ట్రీపుల్ ఐటీకి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారులు జ్యోతి, ధనలక్ష్మి బుధవారం ఓ ప్రకట నలో తెలియజేశారు. పదవ తరగతి ఫలితాలలో మండలంలో మొదటి ఐదు స్థానాలు సాధించిన నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన మహిత నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు, లహరి, రమ్య, వెంకటమనోహర్, యశ్వంత్ ఇడుపుల పాయ క్యాంపస్‌కు, కదిరినాయడుపల్లి ఉన్నత పాఠశాల చెందిన శృతి ఒంగోలు క్యాంపస్‌కు ఎంపికయ్యారు. నందవరం మోడల్ స్కూల్ చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడంపై ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని ట్రిపుల్ ఐటీకి ఎంపీక కావడం పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రవీంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కేశవరెడ్డిలు అభినందనలు తెలియజేశారు.

## ఇంటి వద్దకే వృద్ధులకు, వికలాంగులకు రేషన్ పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రతినెల 26 నుంచి 30తేదీ వరకు 65 సంవత్సరాల పైబడిన వృద్దులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని తహసీల్దార్ అనిల్ కుమార్ రేషన్ డీలర్లకు ఆదేశించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గతంలో 1 తేదీ నుంచి 5 తేదీ వరకు వృద్దులకు, వికలాంగులకు రేషన్ పంపిణీ చెయ్యడం జరిగిందని తెలిపారు. వారికి ఈనెల 26 నుంచే ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. అలాగే మండలంలో ఈకేవైసీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వీఆర్వోలతో కలిసి వచ్చే వారంలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా వీఎస్‌యూ సంస్థాపన దినోత్సవం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కాకుటూరు గ్రామంలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం సంస్థాపన దినోత్సవం బుధవారం సాయంత్రం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. విశ్వవిద్యాలయ అభివృద్ధిపై చర్చలు జరిపే వేడుకగా ఈ కార్యక్రమం నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు హాజరయ్యారు. విశిష్ట అతిథిగా నెల్లూరు మున్సిపల్ కమిషనర్ నందన్ పాల్గొన్నారు. ఉపకులపతి మాట్లాడుతూ.. '2008లో స్థాపితమైన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వివిధ రంగాల్లో అపూర్వమైన పురోగతి సాధించింది. ఈ ప్రగతికి పూర్వ ఉపకులపతులు, రిజిస్ట్రార్లు అందించిన సేవలు మరచిపోలేం' అన్నారు. కమిషనర్ నందన్ మాట్లాడుతూ, "విశ్వవిద్యాలయం విద్యారంగ అభివృద్ధికి నగర పాలక సంస్థ తరఫున అన్ని విధాలుగా మద్దతు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే దిశగా ముందడుగు వేయాలన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. 'ఈ విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధనా




రంగాల్లో కీలకంగా ఎదుగుతోంది. ప్రతి సంవత్సరం ఫౌండేషన్ డేను ఘనంగా జరుపుకోవడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి ప్రతీక' అన్నారు. ఈ వేడుకలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలతో, ఘనతతో కొనసాగింది.

# రేషన్ సరుకులు సజావుగా పంపిణీ చేయాలి




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం రేషన్ డీలర్లు తమ గ్రామాల్లో ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని తహసిల్దార్ ప్రమీల పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆమె మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రమీల మాట్లాడుతూ.. జులై నెలకు సంబంధించి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీని సజావుగా నిర్వహించాలని డీలర్లను ఆదేశించారు. అలాగే వృద్ధులు, దివ్యాంగులు, మంచానికి పరిమితైన వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దకే రేషన్ అందించాలని తెలిపారు. ప్రతి రేషన్ షాప్ డీలర్లు జులై ఒకటవ తేదీ నుండి సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్దేశించిన సమయం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సరుకులు అందించాలని తెలిపారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ దుకాణంలోని రేషన్ బియ్యం ప్రజలకు సక్రమంగా అందాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. జలదంకి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారని వాటిపై కూడా ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. డీలర్లు తమకు కేటాయించిన రేషన్ దుకాణాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్దేశించిన సమయాల్లో వారికి బియ్యంతో పాటు సరుకులు అందించాలని డీలర్లకు తెలిపారు. ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడినట్లు తెలిస్తే సంబంధిత డీలర్ల లైసెన్స్ రద్దుచేసి వారిపై కేసు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జూలి బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిటిఎఫ్ సేవలపట్ల ఆకర్షితులవుతున్న ఉపాధ్యాయులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌ఫెడరేషన్ (ఏపిటిఎఫ్) నాయకులు అందిస్తున్న సేవలు, చేస్తున్న పోరాటాలు, సాధిస్తున్న ఫలితాలతో అధికంగా ఉపాధ్యాయులు తమ యూనియన్‌పట్ల ఆకర్షితులవుతున్నారని యూనియన్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం ఆత్మకూరు మండంలో ముమ్మరంగా పర్యటించి సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. వాసిలి, పేరారెడ్డిపల్లి, బట్టేపాడు, అప్పారావుపాళెం, మురుగుళ్ళ, కరటంపాడు, ఆత్మకూరు టౌన్‌లలో ఏపిటిఎఫ్ నాయకులు ముమ్మరంగా పర్యటించి ఉపాధ్యాయులను కలిసి యూనియన్‌సభ్యత్వం నమోదు చేశారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి మాట్లాడుతూ.. తమ యూనియన్ విద్యావ్యవస్థ పటిష్టానికి, ఉపాధ్యాయుల కోర్కెల సాధనకు, సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు ప్రత్యేకంగా చురుగ్గా కృషిచేస్తుందని, యూనియన్ నాయకులుగా తాము అందిస్తున్న సేవలకు అధికంగా ఉపాధ్యాయులు సంతృప్తిచెంది యూనియన్ సభ్యత్వం స్వీకరించారన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి అమలుచేయాలని,



పెండింగ్ బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి, ఆర్.రామసుబ్బారెడ్డి, సి.హెచ్. మల్లికార్జునరెడ్డి, ఏ.వెంగయ్య, టి.సురేష్, సి.హెచ్. శివకుమార్‌రెడ్డి, ఐ.శ్రీనివాసులురెడ్డి, ఎస్‌డి.సాజిద్, బి.దయాకర్‌రెడ్డి, జి.తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సర్పంచ్‌లకు శిక్షణ నేటినుండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని మండలపరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో మహిళా సర్పంచ్‌లకు డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమం ఈనెల26వతేదీనుండి 28వతేదీవరకు నిర్వహిస్తామని స్థానిక ఎంపిడివో ఆసిఫ్‌ఖాన్ తెలిపారు.

ఆత్మకూరు డివిజనల్‌లోని మహిళా సర్పంచ్‌లందరూ ఈ శిక్షణాతరగతులకు హాజరుకావాలని ఆయన కోరారు. స్థానిక స్వపరిపాలనలో మహిళాసాధికారిత గ్రామీణాబివృద్ధి దిశగా 'మార్పు' పై శిక్షణా కార్యక్రమం సరుగుతుందన్నారు. 26వతేదీ నుండి 28వతేదీవరకు ఉదయం 10గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు తరగతులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లోని అందరు మహిళా సర్పంచ్‌లు తప్పకుండా ఈ శిక్షణా తరగతులకు హాజరుకావాలని ఎంపిడివో కోరారు.

## జూనియర్‌లెక్చరర్ పోస్టుకు
# దరఖాస్తులకు ఆహ్వానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఒక లెక్చరర్‌పోస్టు ఖాళీగా ఉన్నందున ఈనెల27వతేదీలోగా అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె.వాణిశ్రీ పేర్కొన్నారు. జనరల్‌ఫౌండేషన్ కోర్సు విద్యార్థులకు బోధించేందుకు పూనియర్ లెక్చరర్ పోస్టు ఉందన్నారు. ఒకేషనల్ విభాగంలో జనరల్‌వొకేషనల్ కోర్సు బోధించేందుకు జూనియర్ లెక్చరర్‌ను నియమించాల్సి ఉందని, అందుకుగాను అభ్యర్థులు ఎం.ఏ(ఎకనామిక్స్) పూర్తిచేసిన వారు అర్హులని, పి.జిలో కనీసం 50శాతం మార్కులు ఉండాలని, అర్హులు ఈనెల 27వతేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, ఈనె27వతేదీ ఉదయం 10.30గంటలకు అభ్యర్థులకు కాలేజిలో ఇంటర్వ్యులు నిర్వహిస్తామని, హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు /వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ అధీనంలో ఉన్న 33/11కేవీ డిఎస్ఆర్ సబ్ స్టేషన్ పరిధిలో రోడ్ వెడల్పు పనులు జరుగుతున్నందున ప్రగతి నగర్ ఎ అండ్ బి బ్లాక్స్.. జడ్‌పి కాలనీ.. లేక్ వ్యూ కాలనీ.. సుజాతమ్మ కాలనీ.. గౌతమి నగర్.. పొదలకూరు రోడ్.. పరిసర ప్రాంతాల్లో గురువారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ బుధవారం ఒ ప్రకటనలో తెలిపారు.

## యూరియా ఎక్కువ వాడకం వల్ల ప్రయోజనం ఉండదు

▸ వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచన



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వరి పంటలో యూరియా ఎక్కువ వాడటం వల్ల ప్రయోజనం ఉండదని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని పిడతాపోలూరు గ్రామ పంచాయతీలో వ్యవసాయ శాఖ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ, కెవికె శాస్త్రవేత్తలు శివజ్యోతి, ఉద్యాన శాఖ అధికారి ప్రేమలత, స్థానిక వ్యవసాయ శాఖ ఏవో జోత్స్న రాణి, ఇఫ్కో కంపెనీ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా లిక్విడ్ నానో యూరియా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో వ్యక్తి అదృశ్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో నాలుగురోజుల క్రితం షేక్ ఖాజాహుస్సేన్ (ఇలియాజ్)(28) అనే వ్యక్తి కన్పించడం లేదని ఆయన సోదరి నూర్జహాన్ పేర్కొన్నారు. కలిగిరి మండలం ఎరుకులరెడ్డి పాళెంకు చెందిన ఖాజా హుస్సేన్ తనవద్ద కని వచ్చి ఇంటికి రాలేదని ఆమె పేర్కొన్నారు. ఆయన కాస్తంత మతిస్థిమితం లేనివాడని, తరచూ ఏఎస్‌పేటకు వెళుతుంటాడని ఆమె వివరించారు. అవివాహితుడైన ఖాజాహుస్సేన్ గతంలో బేల్దారిపనులు చేసుకుంటేండేవాడని, కొంతకాలం ఆ పనిచేయడం లేదని ఆమె వివరించారు. తమ సోదరుడి ఆచూకికోసం ఎంతగా గాలించినా కానరావడం లేదని ఆమె ఆవేదనతో తెలిపారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే ఆత్మకూరు పట్టణంలోని 13వ వార్డులో యర్రమట్టిగుంటలో తనకుకానీ, లేదా 6281326149, 9491922859 నెంబర్ల ద్వారా సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు.

## మ్యాపింగ్ పేరుతో పలువురికి ఇక్కట్లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పెన్షన్లు, రేషన్‌కార్డులు, కార్డుల్లో మార్పులు, చేర్పులు, ఇతర ప్రభుత్వ సంక్షేమపథకాలకు మ్యాపింగ్ అనేది ఇబ్బందికరంగా మారిందని పలువురు వాపోతున్నారు. సర్వే పేరుతో కొందరు సిబ్బంది ఆయా కుటుంబాలవారిని వివరాలు అడగకుండానే వివరాలు నమోదు చేసుకొని మ్యాపింగ్ చేశారని చెబుతున్నారు. ఒక కుటుంబంలోని కుమారులు, కుమార్తెలు వివాహానంతరం ప్రత్యేకంగా ఉంటూ ప్రత్యేక రేషన్‌కార్డులు పొందినా ఒకే ఇంట్లో వేర్వేరు పోర్షన్లలో ఉన్నా ఒకే ఇల్లుగా ఆన్‌లైన్‌లో ఈ మ్యాపింగ్ చూపుతోంది. ప్రత్యేకంగా రేషన్‌కార్డు ఉన్నా ప్రత్యేక కుటుంబంగా పరిగణించకుండా రెండు కార్డులవారికి ఇబ్బందిగా మారిందని, ఒక కార్డులో వారి ఇంటిస్థలం, విద్యుత్‌బిల్లులు అధికంగా ఉన్నా, ట్యాక్స్‌లు చెల్లిస్తున్నా మరో కార్డుదారులు కూడా రేషన్‌కార్డుకు అర్హత కోల్పోతున్నారని పలువురు వాపోతున్నారు. సంక్షేమపథకాలకు తక్కువ వేతనాలున్న అంగన్‌వాడీలు, రెవిన్యూసహాయకులు తదితరులకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలంటూ సంక్షేమపథకాలకు అర్హత లేకుండా ఉందని వారంతా తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం వాస్తవపరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని, అంగన్‌వాడీలు, గ్రామసహాయకులు, మున్సిపల్ కార్మికులు తదితరాల వేతనాలను పరిగణనలోకి తీసుకోవాలని, అందరికీ సంక్షేమపథకాలందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# పాఠశాలను మా ఊరు నుంచి తరలించదు సారు!

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీ పరిధిలోని జంగంరెడ్డి పల్లి పాఠశాలను గ్రామానికి దూరంగా 3, 4, 5, తరగతులను తరలించొద్దని విద్యార్థిని తల్లిదండ్రులు బుధవారం పాఠశాల ఎదుట ఆందోళన చేపట్టినారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తమ ఇబ్బందులు ఏమాత్రం పరిగణలోనికి తీసుకోకుండా పంచాయతీ పరిధిలోని ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న మోడల్ స్కూల్ విలీనం చేసే ప్రక్రియ చేపట్టినారని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ సహేతకం కాదని వాపోయారు. జంగం రెడ్డిపల్లి గ్రామంలో నివసించేవారు ఎస్సీ కులానికి చెందిన వారిని ఇక్కడ పాఠశాలల్లో 19మంది విద్యార్థులను ఉండగా వీరిలో 3,4,5 తరగతులకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు 9 మందిని ఒకటిన్నర కిలోమీటర్ దూరంలో ఉన్న మోడల్ స్కూలుకు ఒకటిన్నర కిలోమీటర్ దూరం నడిచి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. మా గ్రామం నుండి వరికుంటపాడుకు వెళ్లాలంటే సరైన రోడ్డు మార్గం లేదని, వర్షాకాలం అయితే రోడ్డంతా బురదమయమై వాహనదారులు జారి పడిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. విద్యాశాఖ సౌలభ్యం కోసం



పాఠశాలను తరలించే ప్రయత్నం నిర్మించకపోతే ప్రత్యక్ష కార్యచరణతో నిరసన కార్యక్రమం చేపట్టవలసి ఉంటుందని గ్రామస్తులు హెచ్చరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ గ్రామంలోనే 3, 4, 5 తరగతులను యధావిధిగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టులో లోక్ అదాలత్ కోఆర్డినేషన్ కమిటీ మీటింగ్



## జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో సహా ఉన్నతాధికారులు హాజరు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జూలై 5న జరగనున్న జాతీయ లోక్ అదాలత్, జైలు ఖైదీల సమస్యలపై జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాఅధికారుల కోఆర్డినేషన్ కమిటీ జిల్లా కోర్టులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ తదితర జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు. జూలై 5వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం ఎలా చేయాలి, జైల్లో ఉన్న పెండింగ్ కేసుల ఖైదీల సమస్యలపై ఎలా ముందు వెళ్లాలి విక్టిమ్ కాంపెన్సేషన్ స్కీమ్ పెండింగ్ కేసుల విషయం తదితర అంశాలపై కమిటీలో సూచనలు, సలహాలు జరిగినాయి. వివిధ శాఖల అధికారులకు న్యాయమూర్తులు తగు సలహాలు ఇచ్చారు. కేసులు పరిష్కారానికి అన్ని శాఖల సహకారం అవసరమని కోఆర్డినేషన్ కమిటీలో అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి గీత, మూడవ అదనపు జిల్లా జడ్జి తేజోవతి, నాలుగవ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, ఐదవ అదనపుజిల్లా జడ్జి సరస్వతి, అడిషనల్ ఎస్పీ సౌజన్య, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ నందన్, తిరుపతి డిఆర్‌ఓ నరసింహులు, జైలు సూపరింటెండెంట్ సన్యాసిరావు, నాయుడుపేట ఎస్‌టిపిఓ చెంచురావు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఇంచార్జ్ సన్యాసిరావు, ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు

## మండల టీడీపీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 27వ తేదీన జరగనున్న జాబ్ మేళాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని మండల టిడిపి అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వల్ల ఈనెల 27వ తేదీన వెంకటాచలం మండలం కాకుటూరు విక్రమ సింహపూరి విశ్వవిద్యాలయం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ ఎస్ఎస్‌డిసి, సోమిరెడ్డి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా నందు 30కు పైగా కంపెనీలు వస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు అన్నారు. 2000 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. విద్యా అర్హతలు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, బిటెక్, ఎంబీఏ, ఫార్మసీ కోర్సులు చదువుకున్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు మొబైల్ నెంబర్లు 6304545937, 8074634065కు ఫోన్ చేయాలని తెలియజేశారు.

## నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మత్స్య కళాశాల పనిచేస్తున్న బోధన ,బోధనేతర, ఔట్సోర్సింగ్ సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణియన్ పై రెండు రోజుల క్రితం జరిగిన దాడిని ఖండిస్తూ కళాశాల ముఖద్వారం వద్ద నిరసన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు ఇప్పటి వరకు దాడి చేసిన వారి పట్ల శాఖ పరమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందని సందేహం వ్యక్తం చేశారు. అసోసియేట్ డీన్ కు భద్రత లేకపోతే మిగిలిన వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పశుసంవర్ధక శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పాడి రైతులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కావలి డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎన్.మల్లారెడ్డి కోరారు. ఆయన బుధవారం పట్టణంలోని బిట్-1రైతు సేవ కేంద్రంలో పశువైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయాల పరిధిలో పనిచేసే గ్రామ పశుసంవర్ధక శాఖ సహాయకులు ప్రతిరోజు సచివాలయాలకు వెళ్లి పాడి రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలన్నారు. పశువులు, జీవాలకు సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు చేయాలన్నారు. పశు దానాను పాడి రైతులకు సక్రమంగా అందజేయాలన్నారు. గురువారం నుంచి జూలై 10వ తేదీ వరకు జరిగే నట్టల నివారణకార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అందించే పశుసంవర్ధక శాఖ పథకాలను పాడి రైతులకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్లిన, బదిలీపై వచ్చిన సిబ్బందిని సన్మానించారు. ఈ సమావేశంలో ఉదయగిరి, మర్రిపాడు మండలాల ఏడి హెచ్ ఏలు శశిధర్ జయచంద్ర రెడ్డి, వైద్య అధికారులు రాఘవేంద్ర శర్మ, వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు పొంది ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన ఎం. అక్షిత, షేక్ తస్లీమ్ఫుజా అనే విద్యార్థులను బుధవారం ఉపాధ్యాయులు, సిబ్బంది సన్మానించి బహుమతులను అందజేసి అభినందించారు. అలాగే పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు బాలకేశవులు, ఉపాధ్యాయులు కరుణాకర్, మోహన్రావు, సురేష్ కు మార్లను, పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు నరేష్, రాజ్యలక్ష్మి, విజయ, విజయకుమారి, షమీలాబేగం, స్వాతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు షరీఫ్, సీఆర్పీ ఇనయితుల్లా, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ఎంఈఓ-2తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన బుధవారం మండలంలోని వెంకట్రావుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు. సందర్భంగా విద్యార్థుల ఉపాధ్యాయ హాజరును తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వెంకట్రావుపల్లి ప్రాథమికో న్నత పాఠశాలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ ఏడాది నుంచి ఉన్నత పాఠశాలగా స్థాయిపెంచడం జరిగిందన్నారు. 8వ తరగతిలో 32 మంది విద్యార్థులు ఉన్నారని వారిని ఎన్ఎంఎంఎస్ ప్రతిభ పరీక్షకు శిక్షణ ఇచ్చి సంసిద్ధులను చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి రుచి చూశారు. పాఠశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తున్న మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చల్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మండల టీడీపీ నాయకులు. మండలంలో శాంతిభద్రలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య, ఇండ్ల సీనయ్య, ప్రసన్న పాల్గొన్నారు.

## మాతృమూర్తి శక్తి కార్యవర్గ కమిటీ ఏర్పాటు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పూసలకాలనీలో బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మాతృమూర్తి శక్తి కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేశారు. కాలనీలో హిందూ బంధువులు, మహిళలు విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో పాలు పంచుకోవటానికి ముందుకు రావటంతో విశ్వహిందూ పరిషత్ పట్టణ కమిటీ సభ్యులు వారిని కలిసి మాతృమూర్తి శక్తి కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ జీవీబీ మురళీకృష్ణ దాతృత్వం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జ్యోతిష శిరోమణి డాక్టర్ జివిబి మురళీకృష్ణ సాయం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పాటూరు వారి కండ్రిగ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు తమ వంతు సహకారం అందించి దాతృత్వం చాటుకున్నారు. బుధవారం విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. సొంత నిధులు వెచ్చించి 27 మంది విద్యార్థులకు 7200 రూపాయలు విలువ కలిగిన నోటు పుస్తకాలు, పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పద్మావతి, ఉపాధ్యాయురాలు అనురాధ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించిన ఎస్పీ




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న నేరాలపై నెలవారి సమీక్ష సమావేశం బుధవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఐజిపి–ఏపీఎస్పీ బెటాలియన్స్ బి.రాజకుమారి ఐపిఎస్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ.. నేరాలు చేదించుటకు సాంకేతికతను అందుపుచ్చుకునేందుకు పలు సూచనలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్లో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సిసిటిఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని తద్వారా సమాచారం పదిలంగానూ, అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందని వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు కృషి చేయాలని, ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలని, మిస్సింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రోన్లు సీసీటీవీ కెమెరాలు, ఇతర సాంకేతిక పరిజ్ఞానంతో నేర పరిశోధన మరియు నేర నియంత్రణ వేగవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై తగు ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు.. ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల కట్టటికి తగు రీతిలో చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసాల పట్ల, చట్టాలపై ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు మహిళలు యువత ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి కూడా అవగాహన కల్పించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్ శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఈ సందర్భంగా ఐజి సూచించారు.గత నెలల కన్నా నెల్లూరు జిల్లాలో మంచి పురోగతి సాధించిందని జిల్లా ఎస్పీని ఐజి అభినందించారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్పీఎస్ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, డిపిఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూలు, ఎంపీడీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెలలో ప్రతిభ కనబరిచిన జిల్లాలోని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్బీ, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ఉమెన్ పిఎస్, ఏఆర్ డీఎస్పీలు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించకూడదు

## జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఇందుకూరుపేట మండలం, కుడితిపాలెం కాకర్ల దిబ్బలో 10 సంవత్సరాల బాలిక చెంచమ్మపై అమానుషంగా వాతలు పెట్టిన ఘటనకు సంబంధించిన బాధిత బాలికను నెల్లూరు నగరంలోని అపోలో ఆసుపత్రిలో బుధవారం జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్, చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జిల్లాలో జరగడం చాలా బాధాకరం అన్నారు. 10 సంవత్సరాల వయసున్న చిన్నారి చెంచమ్మను వారి తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తమై దూర ప్రదేశానికి వెళుతూ, వారికి తెలిసిన వారి దగ్గర ఉంచడం జరిగిందని, అయితే వారి పక్కింట్లో సెల్ ఫోన్ దొంగతనం జరిగిందనే నేపథ్యంలో మూఢనమ్మకాలకు పోయి చిన్న పాప దొంగిలించిందని అభూత కల్పనని సృష్టించి ఆ అమ్మాయిని చిత్రహింసలు గురి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఆ బాలికకు మెరుగైన వైద్యం అందిచాలని వైద్యులను, ఆసుపత్రి యాజమాన్యంను అరుణమ్మ కోరారు. అదేవిధంగా, జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడలని, నిందితులను కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ హేనా సుజనా, అపోలో ఆసుపత్రి వైద్యులు, సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను ఆక్రమిస్తున్న నిర్మాణాలను తొలగించి వేస్తాం

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో అన్ని డివిజన్లలోని ప్రధాన మార్గాలతోపాటు అనుసంధాన వీధులలో రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని, మార్గాన్ని కుచించి వేసే రోడ్డు ఆక్రమణలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ వైఓ నందన్ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 10వ డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట, పరిసర ప్రాంతాలలో కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డ్రైన్ కాలువలను ఆక్రమిస్తూ మెట్లు, ర్యాంపులు తదితర శాశ్వత నిర్మాణాలను చేపట్టి కాలువల పూడిక తీత, సిల్ట్ ఎత్తివేత పనులకు ఆటంకం కలిగించవద్దని సూచించారు. అనంతరం సౌత్ రాజుపాలెం ప్రాంతంలో జరుగుతున్న స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. పర్యటనలో భాగంగా స్థానిక 17 వ డివిజన్ నారాయణ మెడికల్ కాలేజ్ రోడ్డు ప్రాంతంలో రోడ్డు మార్జిన్ దాటి ట్రాఫిక్కు అంతరాయం కలిగేలా దుకాణాలను ఏర్పాటు చేయకుండా, శాశ్వత నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక వీఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణాన్ని కమిషనర్ సందర్శించి ప్రాంగణంలోని తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్వహణను తనిఖీ చేశారు. అదేవిధంగా వీఆర్ పాఠశాల మైదానంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. స్థానిక 19వ డివిజన్ హరనాథపురం కూడలిలోని అన్న క్యాంటీన్ కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

## జడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన ఎంపీడీఓ



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని ఇటీవల బుచ్చి రెడ్డిపాలెం ఎంపిడిఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎం.నారాయణరెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

### భక్తకోటి.. తీర్థవాది

# తీర్థవాదికి పోటెత్తిన భక్తులు

- స్వామివారి దర్శించుకున్నందుకు బారులు తీరిన భక్తులు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం కీలక ఘట్టమైన తీర్థవాది కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం అనంతరం అమావాస్య కావడంతో భక్తులు సముద్రంలో స్నానాలు చేసేందుకు భారీగా తరలివచ్చారు. వేకువన మూడు గంటల నుంచి సముద్రం వద్దకు భక్తులు భారీగా తరలి రావడంతో ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల మేర సముద్ర స్నానాలు చేసేందుకు భక్తులు కాలినడకన సముద్ర తీరానికి చేరుకున్నారు. సముద్ర స్నానాలు చేసిన భక్తులు తిరిగి ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. భక్తులకు అల్పాహారం తాగునీటిని దాతలు ఓజిలి కృష్ణారెడ్డి అందజేశారు. ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో రామతీర్థం లోని వీధులని భక్తులతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్, పాలకమండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.